

కోడూరు తీరంలో సందడి..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలం కోడూరు సముద్ర తీరంలో సందడి వాతావరణం ఏర్పడింది. మండుతున్న ఎండల ప్రభావం నుంచి ఉపశమనం పొందేందుకు ఆదివారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు కోడూరు తీరానికి తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజల రాకపోకలు సాగాయి. కుటుంబాల సమేతంగా కదలి వచ్చి తీరం వెంబడి సందడి చేశారు.

ఆరోగ్యంలో కేరళ టాప్..!

○రాజ్యాంగం అమలే జాతీయత..

○జెఎస్ సార్మక సదస్సులో పి.వి. రమేష్... ప్రొఫెసర్ కె . నాగేశ్వర్

మాట్లాడుతున్న వైద్యశాఖ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ పివి రమేష్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని, దీనిని అమలు పరిచే ప్రభుత్వాలను ఎన్నుకోవాలని, దేశంలో ఆరోగ్య విషయంలో కేరళ ప్రథమ స్థానంలో ఉందని ప్రభుత్వ మాజీ వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పివి రమేష్ అన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయడమే జాతీయత అన్నారు. కొందరు కులాలు, మతాలు, ప్రాంతాల వారీగా రాజీకయాలు చేస్తున్నారని ప్రొపెసర్ కె. నాగేశ్వర్ పేర్కొన్నారు. డాక్టర్ జెట్టి శేషారెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా స్మారక సదస్సు నెల్లూరు నగరంలోని డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో "ప్రజారోగ్యం- రేపటి అవసరాలు- ప్రభుత్వ బాధ్యత అనే అంశం' " జాతీయవాదం- ప్రస్తుత పోకడలు" అనే రెండు ప్రధాన అంశాలపై నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. పివి రమేష్ మాట్లాడుతూ జెట్టి శేషారెడ్డి పేరుతో జరుగుతోన్న సదస్సులో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆయన తన జీవితమంత పేద ప్రజల కోసం జీవించారన్నారు. తాను సుమారు 35 దేశాల్లో పనిచేశానని, అన్ని చోట్ల ఆరోగ్య విషయాలను పరిశీలించానన్నారు. ప్రభుత్వాలు పాఠాలు నేర్చుకోవడం లేదని, కేవలం ఎన్నికల్లో అందరికీ ఆరోగ్యమనే హామీలిచ్చి తర్వాత విస్మరిస్తున్న పరిస్థితి ఉందన్నారు. అందరికీ ఆరోగ్యం ఇచ్చే ప్రభుత్వాలు ఎన్నుకోవాలని సూచించారు. ఆరోగ్య విషయంలో అసమానతలు ఉండకూడదన్నారు. ఆరోగ్యం లేకుండా ఏమీ సాధించలేమన్నారు. పేదరికం కారణంగా పసి పిల్లలు చనిపోతున్నారన్నారు. 1918లో ఏడాదికి 7. 21 లక్షల మంది పుట్టిన పిల్లలు చనిపోయారన్నారు. రోజుకి రెండు వేల మంది సంవత్సరంలోపు పిల్లలు మృతిచెందారన్నారు. 1.40 లక్షల మంది తల్లులు గర్భిణులుగా మరణించారన్నారు. రోజుకు 400 మంది తల్లులు చనిపోయారన్నారు. సగం మంది మహిళలు అమిబియా, 60 శాతం మంది పిల్లలకు అమీబియా ఉందన్నారు. 60 ఏళ్ల పైబడిన వారి సంఖ్య పెరుగుందని, అందువల్ల ఆరోగ్య సమస్యలున్నాయన్నారు. మలేరియా, డయారేయా, గుండెజబ్బులు, బిపి. షుగర్ వంటి జబ్బులు పెరుగుతు న్నాయన్నారు. యూరఫ్‌లో ఉన్న హెల్త్ సిస్టమ్ కేరళలో నడుస్తుంనద్నారు. అంతర్జాతీయ స్థాయి వైద్యం కేరళలో అందుతుందన్నారు. రాష్ట్రాల మధ్య, జిల్లాల మధ్య, గ్రామాల మధ్య తీవ్రమైన ఆరోగ్య వ్యత్యాసాలున్నాయన్నారు. అక్షర్యాసతలోనూ ఎపి వెనుకబడిందన్నారు. ఎపిలో 33 శాతం మంది స్త్రీలు 18 సంవత్సరాల ముందే వివాహాలు చేసుకుంటున్నారన్నారు. స్త్రీ ఆరోగ్యం, చదువు విషయంలో ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని కోరారు. 30 శాతం మంది స్త్రీలు గృహ హింసకు గురైతున్నారన్నారు. స్త్రీలు 45 శాతం ప్రయివేటు ఆస్పత్రుల్లో 65 శాతం ప్రయివేటు ఆస్పత్రుల్లో జన్మిస్తున్నారన్నారు. ప్రమాదకరమైన విషయ మేమంటే 65 శాతం మంది స్త్రీలకు ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 10 వేల మంది పిల్లలు పుడితే 30 మంది తొలి పుట్టినరోజు చేసుకోకుండానే చనిపోతున్నారన్నారు. మెడికల్ ఎడ్యుకేషన్‌లో ప్రయివేటు విద్య పెరిగిపోయిందన్నారు. ఎంబిబిఎస్‌కు రూ కోటి, పిజీ కోసం మరో రూ. 2 కోట్లు ఖర్చుపెట్టి ఆసుపత్రుల్లో ఆరోగ్యం, ప్రజల గురించి ఆలోచించడం లేదన్నారు. ఆసుపత్రుల్లో స్టాఫ్ కొరత ఉందన్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ, ప్రయివేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్నారన్నారు. ఇలా వైద్య రంగం నిర్లక్ష్యానికి గురువుతుందన్నారు.

రాజ్యాంగం అమలే జాతీయత

ప్రొఫెసర్ కె నాగేశ్వర్

ప్రొపెసర్ కె. నాగేశ్వర్ మాట్లాడుతూ జాతీయత అంటే ఒక మతం, కులం, ప్రాంతం కాదన్నారు. రాజ్యాంగం అమలు చేయడమే జాతీయత అన్నారు. ఒకప్పుడు దేశ స్వాతంత్ర్యం కోసం అందరూ కలిసి పోరాటం చేశారన్నారు. దేశ భక్తి అంటే , జాతీయత అంటే ఏమిటనే విషయంపై ప్రజలు అవగాహన ఉండాలన్నారు. దేశంలోనూ, యూరఫ్ దేశాల్లో జాతీయత వేర్వేరుగా ఉందన్నారు. దేశం అనే భావన ఆధున కిమైనద న్నారు. జాతీయత విషయంలో యూరఫ్, భారత్‌ను పరిశీలించినప్పుడు యూరఫ్ దేశాల్లో ఇంగ్లీష్ కామన్ రీజియన్‌గా ఉంటుం దన్నారు. దేశంలో ఒక రీజయన్, భాష ఉంటుందన్నారు. భారత్‌లో దేశమనే భావన , జాతీయత అనే భావన బ్రిటీష్ సామ్రాజ్యవాదంతో జరిగిన పోరాటమే జాతీయతగా ఏర్పడిందన్నారు. స్వాతంత్ర్య పోరాటం పాలనకు వ్యతిరేకంగా జరిగిందని, బ్రిటీష్ ప్రజల మీద కాదన్నారు. ఆంగ్లో ఇండియన్లను భారత్ ఆదరించిందన్నారు. వలస పాలకులను ఎదుర్కోవడానికి కుల,మత, ప్రాంతానికి వ్యతిరేకంగా అందరూ బ్రిటీష్ పాలకులపై పోరాటం చేశారన్నారు. దేశమంటే ఒక మతం, కులం, భాష కాదన్నారు. 'దేశమంటే మట్టి కాదోయో, దేశమంటే మనుషులోయ్' అని గురజాడ మహకవి చెప్పారన్నారు. డార్విన్ జీవ పరిణామ క్రమాన్ని పాఠ్యాంశాల నుంచి తొలగిస్తురన్నారని, కోతి నుంచి మనిషి పుట్టారని ఆయనకు తెలుసా అని ప్రశ్నిస్తున్నారన్నారు. నిజమైన జాతీయత అంటే ప్రజల జీవితం అన్నారు. అదానిపై ఆరోపణలు వస్తే, ఇది తనపై కాదని దేశంపై దాడి అని చెప్పారని, అదాని అంటే దేశం కాదన్నారు. దేశంలో 23 కోట్ల మంది ప్రజలకు రోజు రూ 370 కూలి రావడం లేదన్నారు. అదానికి గంటకు రూ 16వేల కోట్లు ఆదాయం వస్తుందన్నారు. దేశమంటే ఇద్దరో, ముగ్గురో పారిశ్రామికవేత్తలు కాదన్నారు. 10 మంది బడా పారిశ్రామికవేత్తలపై ఒక్క శాతం పన్ను వేస్తే ప్రభుత్వ ఆరోగ్య బడ్జెట్‌ను 30 సంవత్సరాలు నడప వచ్చునన్నారు. వారిపై పన్నులు వేయవద్దనేవారు దేశ భక్తులా అని ప్రశ్నించారు. దేశమంటే ప్రజలు తప్ప, సంపన్నులు కాదన్నారు. దేశ గతాన్ని పొగడాలని, వర్తమాన విషయాలు చెబితే దేశ ద్రోహంగా చిత్రీకరిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సదస్సుకు డాక్టర్ రామచంద్రారెడ్డి ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. మాజీ ఎంఎల్‌ఎ విరపు బాల సుబ్రమణ్యం , జెఎస్ ట్రస్ట్ ఛైర్మన్ చంద్ర రాజగోపాల్, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంవి రమణయ్య, యుటిఎఫ్ నాయకులు నవకోటేశ్వరరావు, జెవివినాయకులు మాదాల రాము తదితరులు పాల్గొన్నారు.

జెఎస్ స్మారక సదస్సుకు హాజరైన జనం

మాట్లాడుతున్న ప్రొఫెసర్ కె నాగేశ్వర్

కేంద్ర మంత్రి అమిత్ షా విశాఖ పర్యటనను వ్యతిరేకిస్తూ నెల్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్షాల నాయకులు, కార్యకర్తలు

అమిత్ షా గో బ్యాక్..!

వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలోని బిజెపి తొమ్మిదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన ద్రోహానికి ఆ పార్టీ నేతలు రాష్ట్రంలో పర్యటించే నైతిక హక్కు కోల్పోయారని పలు వామపక్ష పార్టీల నేతలు విమర్శించారు. తొమ్మిదేళ్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై ఆదివారం కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా విశాఖ పర్యటనను వ్యతిరేకిస్తూ నగరంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఎంఎల్ పార్టీ, తదితర వామపక్షపార్టీలు నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఈ నిరసన ప్రదర్శన గాంధీబొమ్మ సెంటర్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు సాగింది. అనంతరం విఆర్‌సి సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసిన వాగ్దానాలు అమలు చేయడంలో, విభజన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అధికార వైసిపి, ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులు ప్రధానితో చర్చలు జరిపి ప్రభుత్వమే విశాఖస్టీల్ ప్లాంట్‌ను నిర్వహించే విధంగా ఒప్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేసేందుకు కేంద్రం పూనుకోవడం దారుణమన్నారు. దేశ ప్రధానిగా నరేంద్రమోడి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బిజెపి నాయకులు రాష్ట్ర పర్యటనకు రావడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇటీవల ఒడిశ్సాలో జరిగిన రైలు ప్రమాదానికి బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సిపిఐ జిల్లా కార్యదర్శి వి.రామరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విభజన హామీలు అమలు చేసే క్రమంలో ఎపికి ప్రత్యేక మోదాను ఇస్తామని ప్రకటించిందన్నారు. నేడు ఆదిశగా అలోచన చేయకపోవడం దారుణ మన్నారు. రైల్వే జోన్, వెనకబడిన ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రత్యేక నిధుల కేటాయింపు వంటివాటిల్లో ఏ ఒక్కటీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రజలు ఇబ్బంది పడుతుంటే కేంద్ర ప్రభుత్వాన్ని అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం, ప్రతిపక్ష టిడిపి, మరో పార్టీ జనసేన నాయకులు ప్రశ్నించక పోవడం శోచనీయమన్నారు. బిజేపి అనుసరిస్తున్న ద్వంద్వవైఖరిని ప్రజలను గుర్తించాల న్నారు. ఎంఎల్ పార్టీ నాయకులు యానాదయ్య, సిపిఎం ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సాగర్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, నాయకులు జి.నాగేశ్వరరావు, ఆర్ శ్రీనివాసులు,కిన్నెర కుమార్, కొండా ప్రసాద్,జి. సూర్యనారాయణ, మూలం ప్రసాద్,సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యు డెమోక్రసీ, ఎంఎల్ పార్టీల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటాచలంలో...

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి -వెంకటాచలం

వెంకటాచలంలో వేసవి విజ్ఞాన శిబిరము ఆదివారంతో ముగిసింది. గత నెల 8వ తేదీ నుంచి జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసిందని గ్రంథపాలకురాలు ఎ .రేవతి తెలిపారు. విద్యార్థులు ఈ శిబిరంలో చక్కగా పాల్గొని ఈ వేసవి విజ్ఞాన శిబిరాన్ని విజయవంతం చేశారని తెలిపారు. ఈ విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు ఆటలు పోటీలు, క్విజ్ , కంప్యూటర్ నాలెడ్జ్ ,నాట్యాలు, కథలు చెప్పడం, కథలు చెప్పించినట్లు తెలిపారు. వివిధ పోటీలల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో గత నెల 8వ తేది నుంచి 34 నాలుగు రోజుల పాటు 'చదవడం మాకు ఇష్టం' కార్యక్రమం ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కె.కుమార్‌రాజా, డిప్యూటీ లైబ్రేరియస్ సి.హెచ్ ప్రసాద్ తదితరులు హాజరైయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు గ్రంధాలయాలకు విచ్చేసి పుస్తకాలు చదివి విజ్ఞాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ తరగతులకు హాజరైన వారికి సర్టిఫికేట్లు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.సతీష్‌కుమార్, ప్రసన్నకుమార్, రాజేంద్రప్రసాద్, రక్తదాత సుబ్బారావు తదితరులను సన్మానించారు.ఈ కార్యక్రమం పి.జితేంద్ర, జి.రవీంద్రస్; జె.గిరిజ, పూర్ణచంద్రారెడ్డి , పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

నెల్లూరులో...

మాజీ ఉప రాష్ట్రపతికి ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి - దుత్తలూరు

తనను ఆదరించిన నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషకరమని మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ఆదివారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గం, దుత్తలూరులోని ఓ అతిథి భవనంలో మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయరామరెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు బొల్లినేని వెంకట రామారావు, టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్, మాజీ జడ్పీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తదితరులు ఆయన ఆత్మీయ సమావేశం పాల్గొని వెంకయ్య నాయుడును సత్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ప్రజల సహ కారంతో తాను రెండు సార్లు ఎంఎల్‌ఎగా గెలిచానన్నారు. ఉపరాష్ట్రపతి పదవి అధిరోహిం చగలిగానన్నారు. అప్పట్లో నియోజకవర్గ ప్రజలు చందాలు వేసి తనను గెలిపించారని గుర్తు చేసుకున్నారు. వెనుకబడ్డ ప్రాంత వాసులు బయట ప్రాంతాలకు వెళ్లి అభివద్ధి చెందడం సంతోషాన్ని స్తుం దన్నారు. వెంకయ్య నాయుడు - ఉషమ్మ దంపతులు మండలంలోని నర్రవాడలో జరుగుతున్న వెంగమాంబ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.



వెంకయ్యనాయుడిని సన్మానిస్తున్న నాయకులు

గీత కార్మికుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఇటీవల పాము కాటుతో మతి చెందిన కల్లు గీత కార్మికుని కుటుంబానికి జై గౌడ్ ఉద్యమం ఆర్థిక సాయం చేసి ఆదుకొంది. మండలంలోని అనికేపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు కోసూరు వెంకయ్య గౌడ్ గీత కల్లు గీస్తూ పాము కాటుకు గురై మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకొన్న జై గౌడ్ జిల్లా అధ్యక్షులు మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్ సూచన మేరకు జై గౌడ్ జిల్లా ఉద్యమం అధ్యక్షులు అందజేసిన రూ. 10 వేలు, కమిటీ సభ్యులు జై గౌడ్ ఉద్యమం సలహాదారులు ఉదయగిరి నరసింహులు గౌడ్ ఇచ్చిన రూ. 2 వేలు, మొత్తం రూ. 12 వేలు ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఆర్థిక సాయం అందించి ఆదుకొన్న జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షులు మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, నరసింహులు గౌడ్ లకు బాధిత కుటుంభ సభ్యులు కత్ఞతలు తెలిపారు. కోసూరు వెంకటస ఎబ్బయ్య గౌడ్, నాసిన మురళి గౌడ్, ఉప్పల పరమేష్ గౌడ్, ఉప్పల కిషోర్ గౌడ్, అన్నం మురళి గౌడ్, తాతా వంశి గౌడ్ తదితరులు ఉన్నారు.

సాయం అందజేస్తున్న నాయకులు



మహిళతో మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

ఇంటింటికి 'ఇంటూరి'

ప్రజాశక్తి -కందుకూరు

మండలంలోని మహాదేవపురం పంచాయతీలో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు చేపట్టిన ఇంటింటికి మీ ఇంటూరి కార్యక్రమం 2వ రోజు కాకిబంగారక్కపాలెం, లుంబినివనం, ముప్పరాజువారి కొష్టాలు ప్రాంతాల్లో ఆదివారం సాగింది. నాగేశ్వరరావు ప్రతి ఇంటికి వెళ్లి, పార్టీ మినీ మేనిఫెస్టో లోని అంశాలను వివరించడంతోపాటు ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.మహిళల కోసం మహాశక్తి, యువత కోసం యువగళం, ఇంటింటికి కొళాయి కనెక్షన్, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టూ రిచ్ పథకాలను వివరించారు. మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టా హరికష్ణ, పార్టీ నాయకులు ముప్పరాజు శ్రీహరి, లెనిన్, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి, క్లస్టర్ ఇంచార్జ్ బొద్దులూరి కొండలరావు, బుస్సారెడ్డి కష్ణారెడ్డి, మన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జ్వాలాముఖి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని వరిగొండ దేవల్లాలమిట్ట ప్రాంతంలో ఉన్న శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ట్రస్టుబోర్డు చైర్ పర్సన్ కోసూరు రవీంద్రయ్య ఆధ్వర్యంలో, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తాతా శ్రీనివాసులు పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రత్యేక పూజలు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ శర్మ, బొడ్డుపల్లి మోహన్ కష్ణలు పూజలు నిర్వహించారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి -పొదలకూరు

పట్టణంలోని తొగట వీధిలో చాలా రోజులు నుంచి అపరిష్కృతంగా ఉన్న లో-ఓల్టేజీ సమస్యకు పంచాయతీ పాలకవర్గం, విద్యుత్ సిబ్బంది శాశ్వత పరిష్కారం ఆదివారం చూపారు. సిమెంట్ దిమ్మె నిర్మించి ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కాలనీ ప్రజలు చాలా రోజుల నుంచి ఈ సమస్యతో ఇబ్బందులు పడుతుండడంతో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో సమస్యను పరిష్కరించామన్నారు.వైసిపి నాయకులు సోమా భాస్కర్, సోమా రామకష్ణ, విద్యుత్ సిబ్బంది రఘు, శ్రీనివాసులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

హత్యకేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలోని పాజర్ల గ్రామానికి చెందిన సిహెచ్ హను మంతరావు హత్యకు గురయ్యారు. దీనిపై కేసు నమోదైంది. దర్యాప్తు చేసిన పోలీసులు అదే గ్రామానికి చెందిన నిందితుడు పాటి మహేష్‌ను తెట్టు దగ్గర ఉన్నట్లు గుర్తించి అరెస్టు చేశారు. విచారణ అనంతరం నిందితున్ని కందుకూరు కోర్టులో హాజరు పరిచారు. హనుమంతురావుకు నిందితుడు మహేష్ రూ. 2000 అప్పు చెల్లించాల్సి ఉంది. అప్పు చెల్లించాలని మహేష్‌ను నిలదీశాడు. దీంతో ఆగ్రహించిన మహేష్ బండరాయితో తలమీద కొట్టి తీవ్రంగా గాయపరిచాడు. దీంతో బాధితుడు అక్కడికక్కడే మతి చెందాడు. దీనిపై కేసు నమోదైంది. గుడ్లూరు సర్కిల్ సిఐ సుబ్బారావు, ఎస్‌క్మి ప్రసాద్ రెడ్డి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు.

అమిత్‌షా పర్యటనకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-కావలి

వామపక్ష పార్టీల పిలుపు మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ ఆదివారం కావలి పట్టణం ఉదయగిరి బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ బొమ్మ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీలు, ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు కర్మాగారం, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి ఇంకా అనేక హామీలను ఇచ్చి అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి ప్రభుత్వం, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా విశాఖపట్నం పర్యటన ను వ్యతిరేకిస్తూ కావలిలో ఈ నిరసన కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం విడిపోయేటప్పుడు బిజెపి మేం అధికారంలోకి వస్తే 15 సంవత్సరాలు ప్రత్యేక హోదా కల్పిస్తామని, రాష్ట్రానికి అన్ని హక్కులు కల్పిస్తామని హామీనిచ్చిందన్నారు. ఆ హామీలను ఇంతవరకు అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి ప్రధానమైన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేస్తూ దుర్మార్గమైన ఆలోచన చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

నిరసన చేపడుతున్న వామపక్ష నాయకులు

అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం కళ్లు తెరిచి రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలన్నింటినీ అమలు చేయాలని విశాఖ స్టీల్ ప్లాంట్‌తో పాటు ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సిపిఐ ఏరియా కార్యదర్శి కె.నాగరాజు, సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) నాయకులు కరవది భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు అమలు చేయకుండా ద్రోహం చేస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను కట్టబెడుతూ ఊడిగం చేసున్నారన్నారు. ప్రజా కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొని తినే వస్తువులు అన్నిటిని విపరీతంగా ధరలు పెంచిందని దీనివల్ల ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బిజెపి పాలన ప్రజా వ్యతిరేక పాలనగా ఉన్నదని పారిశ్రామికవేత్తలకు మేలు చేసే విధంగా ఉందని రాబోవు రోజులలో ప్రజా వ్యతిరేకత చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.మదూసుధన రావు, పి.తిరుపాలు, పి.పెంచల నరసింహం, సిపిఐ నాయకులు నరసింహారావు, సిఐటియు నాయకులు కె.జాన్, పి.రత్నం, జి.వెంకటేశ్వర్లు, వీసం బాబురావు, ఎఐటియుసి నాయకులు మల్లె అంకయ్య, ఆదినారాయ, కార్యకర్తలు పాల్గొన్నారు.

జలదంకి మండలంలో అమిత్‌షా పర్యటనకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆంథోనిబాబు అధ్యక్షత వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు టి మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికిచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. విశాఖఉక్కు ప్రయివేటీకరణ, ప్రత్యేకహోదా తదితర అంశాలు రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో బత్తల నరసింహా, గోసు ప్రసాద్, కుట్టుబోయిన శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళపై అత్యాచారయత్నం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని ముదివర్తిపాలెం గ్రామానికి చెందిన గిరిజన మహిళ వివాహితను అదే గ్రామంలో చర్చిలో పాస్టర్‌గా ఉన్న వ్యక్తి తన ఇంటికి పని నిమిత్తం పిలిచి అత్యాచారం చేయబోయాడని సదరు బాధ్యత మహిళా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ విషయమై నెల్లూరు టౌన్ డిఎస్‌పి శ్రీనివాసులు రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి కోవూరు ఎస్ఐ వెంకటేశ్వరరావు ఆదివారం విచారణ చేపట్టారు. అనంతరం బాధితురాలను వైద్య పరీక్షల నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వివాహితను సదరు పాస్టర్ అత్యాచారం చేయబోయాడని ప్రాథమిక విచారణలో తేలిందని, సదరు పాస్టర్‌ను అదుపులోకి తీసుకున్నామని విచారణ అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మాజీఎంపి మేకపాటికి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు : నెల్లూరు పార్లమెంటు మాజీ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు మేకపాటి రాజమోహన్ రెడ్డి 79వ జన్మదిన సందర్భంగా నెల్లూరు క్యాంపు కార్యాలయంలో మండల వైసిపి నాయకులు చంద్ర నారాయణ స్వామి, ముట్టుకుంట్లు లక్ష్మిరెడ్డి శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకసారి ఎంఎల్ఎ, ఐదు దఫాలుగా పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికై ప్రజలకు మెరుగైన సేవలు అందించారన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కళాశాలను, కృష్ణాపురంలో నవోదయ పాఠశాల ఏర్పాటుకు సొంత స్థలాన్ని అందజేశారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి 79వ జన్మదిన వేడుకలను ఉదయగిరి వైసిపి నాయకులతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నెల్లూరులోని ఆయన స్వగృహంలో జన్మదిన వేడుకలు నెల్లూరు జెడ్‌పి సభ్యులు కోట్పెడ్ షేక్.గాలులతాజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా మండల నాయకులతో పాటు జిల్లాలోని నాయకులు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపామన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు షర్మద్దీన్, ఆత్మకూరు మున్సిపాలిటీ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, అల్లారెడ్డిఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎంపిని కలిసిన ఉపసర్పంచ్

ప్రజాశక్తి-వరికుంటపాడు : మాజీ ఎంపి రాజమోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా విరువూరు గ్రామ ఉపసర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డి ఆదివారం నెల్లూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల వరువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పిల్లలను సంరక్షించడం అభినందనీయం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వెంగళరావు నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో సంస్థ సంరక్షణలో ఉన్న 25 మంది పిల్లలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు బియ్యం, పిల్లల పేర్లపై పోస్టాఫీసులో ప్రతి నెల రూ.1000 జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కావలి రెండో పట్టణ ఎస్ఐ జి.మాల్యాద్రి, మాజీ కౌన్సిలర్ కసుపర్తి రాజశేఖర్, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాషా, విశ్రాంత లెక్చరర్ ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ఐ మాల్యాద్రి మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా గత తొమ్మిది నెలలుగా తల్లితండ్రులు ఇద్దరూ లేదా ఒకరు లేని 22 మంది పిల్లలను వారి సంరక్షకుల వద్దనే ఉంచి వారి సంరక్షణ బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమని తెలిపారు. పిల్లలకు సహాయం అందజేస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, కరోనా సమయంలో సంయుక్త సేవాసంస్థ ద్వారా చేసిన సేవలు మరువలేనివి గుర్తు చేశారు. మాజీ కౌన్సిలర్ కసుపర్తి రాజశేఖర్, స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షుడు షేక్.ఖాదర్‌బాషా మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా చేస్తున్న అనేక కార్యక్రమాల్లో భాగంగా పేదపిల్లల సంరక్షణ ఎంతో గొప్ప కార్యక్రమమని తెలిపారు. గత నెల వరకూ 22 మందికి సంరక్షణ అందిస్తున్న సంయుక్త సేవాసంస్థ నేడు డాక్టర్ బెజవాడ రవికుమార్ కొడుకు కోడలు డాక్టర్ బెజవాడ వినీల్ - డాక్టర్ బెజవాడ సాల సద్దాప్ మరోముగ్గురు అదపిల్లల బాధ్యత తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెల నుంచి సంయుక్త సేవాసంస్థ ద్వారా 25 మంది పిల్లలకు సంరక్షణ అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. పిల్లల సంరక్షణ బాధ్యత తీసుకొని సహాయం అందజేస్తున్న దాతలు సామ్ టి సదాప్ - అముద సదాప్ దంపతులకు, డాక్టర్ బి.రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు, డాక్టర్ బి.సతీష్ - డాక్టర్ పి.అపరాణి దంపతులకు, డాక్టర్ పి.శ్రీధర్ - డాక్టర్ కె.రూపాస్ దంపతులకు, డాక్టర్ కె.ఆనంద్ కుమార్ - డాక్టర్ బి.మాధవి లత దంపతులకు, డాక్టర్ పి.పద్మజ, డాక్టర్ బెజవాడ వినీల్ - డాక్టర్ బెజవాడ సాల సద్దాప్ దంపతులకు, బిఎస్ఎస్ అధినేత బెజవాడ ప్రకాశ్-శకుంతల దంపతులకు, పాదర్తి.వెంకటేశ్వర్లు - ప్రమీల దంపతులకు, ఎమ్ నిరెన్ కుమార్ - నిఖిల దంపతులకు, చిన్నారి దాత కె.సంజన, క్రిష్ణకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

17వ తేదీ వరకు ఒంటిపూట బడి

ప్రజాశక్తి-సీతారామపురం : వేసవి సెలవుల అనంతరం సోమవారం నుండి పున్నిస్థాయిలో పాఠశాలలు ప్రారంభం అవాల్సిన నేపథ్యంలో రాష్ట్రంలో ఎండ తీవ్రతలు తగ్గుముఖం పట్టకపోవడంతో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం జూన్ 17వ తేదీ వరకు ఒంటిపూట మాత్రమే బడులు నిర్వహించాలని ఎంఇఒ మస్తాన్‌వలి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7:30 నుండి 11:30 వరకు బోధనా సమయంగా, 8:30 నుండి 9 గంటల మధ్యలో విద్యార్థులకు రాగి జావను ఇవ్వాలని, 11:30 నుండి 12:00 వరకు మధ్యాహ్నం భోజనం నిర్వహించాలన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులు తప్పనిసరిగా పాఠశాల విధులకు హాజరు కావాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో గత మూడు రోజుల నుండి అలిరెడ్డి బంగారుపాలెంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీలు కాండ్ర సతీష్ నాయుడు యువసేన వ్యవస్థాపకులు కాండ్ర సతీష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు మత్స్యకార తీర ప్రాంతాల్లో యువత చెడు వ్యసనాలకు పాల్పడకుండా వారి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉత్సాహభరితమైన స్నేహపూర్వకమైన వాతావరణంలో కలిసిమెలిసి మెలగాలనే ఉద్దేశంతో పోటీని ఆయన ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 52జట్లు ఈ పోటీల్లో తలపడుతున్నాయి. 52 టీముల పాల్గొనగా ఈ వారానికి ఆట ముగింపు టీములు చేరాయి. ఈ పోటీల్లో విజేతలకు వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు కాండ్ర సతీష్ నాయుడు తన సొంత నిధులతో బహుమతులు ప్రదానం చేయనున్నారు.

రూ.50 వేలు విరాళం

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని పాపన్నగారిపల్లిలో నూతనంగా నిర్మించిన రామాలయం గుడికి ఆదివారం మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు రూ.50వేలు విరాళం అందించారు. మొదటగా అర్చకులు వేదమంత్రాలతో ఆయనకు ప్రత్యేక పూజలు చేశారు. పలువురు నేతలు పుష్పగుచ్ఛాలతో ఆహ్వానం పలికారు. మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, వెంకయ్య, ముజే లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి ఏపి మోడల్ స్కూల్లో 11వ తేదిన ప్రవేశ పరీక్షకు 76 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వీరిలో 66 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ ఎ.శ్రీను తెలియజేశారు. పరీక్షల అనంతరం విద్యార్థులకు బిస్కెట్స్ అందజేశారు. దీనికి సంబంధించిన ఫలితాలు ఈ వారంలో ప్రకటించనున్నట్లు తెలియజేశారు. ఇలా ఉండగా 12వ తేదీ నుండి పాఠశాల పునఃప్రారంభం అవుతుందని ఎండలు ఎక్కువగా ఉన్నందున రేపటి నుండి వారం రోజులు పాటు ఉదయం 7:30 నుండి 11:30 గంటల వరకు మాత్రమే పాఠశాల జరుగుతుందని తెలియజేశారు. 12వ తేదీ నుండి జగనన్న విద్యా కిట్లు పంపిణీ జరుగుతుందని తెలియజేశారు.

30యాక్ట్‌తో జనసేనానిని ఆపలేరు..

ప్రజాశక్తి-కావలి : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ "వారాహి యాత్ర"ను జూన్ 14 నుండి 26వ తేదీ వరకు అన్నవరం సత్యనారాయణస్వామి సన్నిధిలో పూజలు చేసి, ఉమ్మడి గోదావరి జిల్లాలో ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరుగుతుంది. ముఖ్యమంత్రికి కళ్యాణ్ "వారాహి యాత్ర" అనగానే గుండెల్లో దడ మొదలైంది. వెన్నులో వణుకు పుట్టిందని జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య అన్నారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అనేది అభ్యర్థి, గౌడవల జరుగుతుందని ఆలోచనతో ఈ సెక్షన్ భారత రాజ్యాంగంలో పొందుపరిచారు. కానీ కళ్యాణ్ ఒక పార్టీ ప్రతినిధి ప్రజాక్షేత్రంలో నాయకుడిగా ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి, ప్రజల మధ్యకు వస్తుంటే భయంతో సెక్షన్ల పేరుతో పాలన పెట్టడం దుర్మార్గమైన ఆలోచనగా ప్రజలు భావిస్తున్నారు. జగన్ మీద ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన జనసైనికులు, వీర మహిళలు తోపాటు, ప్రజలు ఆగ్రహానికి గురవ్వక తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు. శ్రీలంకలో ప్రజల ఆగ్రహానికి గురైన, అక్కడి ప్రభుత్వం ఏమైందో మనకి తెలుసున్నారు. కాబట్టి సెక్షన్ 30 యాక్ట్‌ను వెంటనే రద్దు చేయమని, లేనిపక్షంలో 2024లో ప్రజలే తగిన బుద్ధి చెపుతారని తెలియజేస్తున్నారని తెలిపారు.

అధ్వానంగా కొరుటూరు రోడ్డు

- వెంటనే పునరుద్ధరించాలి సిపిఎం నేతల డిమాండ్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

గత కొన్ని సంవత్సరాల నుంచి అధ్వానంగా ఉన్న మైపాడు నుండి కొరుటూరుకు వెళ్లే రోడ్డును వెంటనే ఉన్నతాధికారులు, కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చొరవ తీసుకొని పునరుద్ధరించాలని సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం కొరుటూరు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కొరుటూరు రోడ్డు మార్గాన్ని సిపిఎం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఇందుకూరుపేట మండలం డివైఎఫ్ఐ అధ్యక్షులు చీమకుర్తి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ పర్యాటక ప్రాంతంగా పేరుగాంచిన మైపాడు నుండి కొత్తకోడూరుకు అనుసంధానంగా ఉన్న ఈ రోడ్డుపై యాత్రికులు ప్రయాణించాలంటే నరకయాతనగా ఉందన్నారు. ముఖ్యమైన అవసరాలు నిమిత్తం మైపాడు పిహెచ్‌సికి ప్రజలు రావాలన్నా, ముఖ్యంగా గర్భిణులు ఈ మార్గం గుండా ప్రయాణించాలంటే బెంబేలెత్తిపోతున్నారన్నారు. ఈ మార్గాన్ని ఉపయోగించే రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పాల అవుతున్నారన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు, కోవురు శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డును పునరుద్ధరించాల న్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెన్ను వేణు, సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

'జెవివి' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని రవినర్సింగ్ హోమ్‌లో ఆదివారం కావలి పట్టణ అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు, చెకుముకి మాస పత్రిక పంపిణీ, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన సేకరణకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్. బెజవాడ. రవికుమార్ జన విజ్ఞాన వేదిక సభ్యత్వ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. డాక్టర్. బెజవాడ. రవికుమార్ మాట్లాడుతూ ప్రజలలోని మూఢనమ్మకాలను పారద్రోలి, శాస్త్రీయ దృక్పథం వైపు చైతన్య పరచాలని, "జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు, చెకుముకి మాస పత్రికల' మెగా మాస్ క్యాంపెయిన్' నిర్వహించాలని తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని," కావున భవిష్యత్తులో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరాలలో అర్హులైన వారందరూ విలువగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కావలి పట్టణ జెవివి సెక్రటరీ గాదిరెడ్డి. హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, సహాయ కార్యదర్శి జి.కళ్యాణి, రెడ్‌క్రాస్ బాధ్యులు కె.హరి నారపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటిన్‌కు రూ.10వేలు విరాళం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరిలో మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్‌కు యుటిఎఫ్ ఉపాధ్యాయులు గాజులపల్లి సుబ్బారెడ్డి, మీనిగ ఫణిరాజు రూ.10వేల చెక్కును మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకటరామారావు, మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు సమక్షంలో మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డికి విరాళంగా అందజేశారు. పలువురు ఇలాంటి దేవామూర్తులకు ఆదర్శంగా నిలవాలని ఉపాధ్యాయులు నిదర్శనంగా తీసుకొని మరి కొందరు ముందుకు రావాలని అప్పుడే మరెన్నో సేవా కార్యక్రమాలకు తోడుగా మన్నేటి నిలుస్తారని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు రంతు జానీ, చంద్రశేఖర్ రెడ్డి రామకృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు 64 శాతం పూర్తి

సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారిణి సిహెచ్ ఉషారాణి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడమే కాకుండా అదనపు తరగతి గదులు నిర్మించి నిరుపేదలకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పనులకు శ్రీకారం చుట్టింది. పాఠశాలల కమిటీల పర్యవేక్షణలో జిల్లాలో నాడు - నేడు ఫస్టు ఫేజ్ పనులు పూర్తి చేశారు. సెంకడ్ ఫేస్‌లో జిల్లాలో దాదాపుగా 64 శాతం పనులు పూర్తి అయ్యాయి. మిగిలిన పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామంటున్న సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారిణి సిహెచ్ ఉషారాణి మాటల్లో...

ఇంటర్వ్యూ

ప్రశ్న. నాడు-నేడు మొదటి ఫేజ్‌లో పనులు ఎన్ని పాఠశాలల్లో నిర్వహించారు. నిధుల ఏ మేరకు ఖర్చు చేశారు..?

జవాబు. నాడు-నేడు మొదటి ఫేజ్ అభివృద్ధి పనులు 1,059 పాఠశాలల్లో నిర్వహించాం. ఈ పనులు నిర్వహణకు రూ.283.50 కోట్ల నిధులు ఖర్చు చేశాం. 945 పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం చేశాం. అదే విధంగా 1053 పాఠశాలల్లో మరమ్మతులు చేశాం. 1048 పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంతోపాటు ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు వంటి మౌలిక వసతులు కల్పించాం. 1041 పాఠశాలల్లో ఆర్ఒ సిస్టం ఏర్పాటు చేసి పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాం. బోర్లు వేయించడం వంటివి చేశాం. 911 పాఠశాలలకు విద్యార్థులు తరగతి గదుల్లో కూర్చొని చదువు కొనేందుకు అనుకూలంగా డెస్కులు పంపిణీ చేశాం. 1055 పాఠశాలల్లో గ్రీన్ బోర్డులు ఏర్పాటు చేశాం. 1029 పాఠశాలలకు పెయింటింగ్ వేయించి అందమైన, అహ్లాదభరితమైన వాతావరణం సృష్టించాం. 812 పాఠశాలల్లో స్మార్టు టీవీలు ఏర్పాటు చేసి ఇంగ్లీషు ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చాం. 44 పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ నిర్మించాం.

ప్రశ్న. నాడు-నేడు సెకండ్ ఫేజ్ కింద ఎన్ని పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారు.. ఎస్టిమేషన్లు ఎంత వేశారు. ప్రభుత్వం అడ్వాన్స్‌గా ఎంత నిధులు విడుదల చేసింది..?

జవాబు. నాడు - నేడు సెకండ్ ఫేజ్ కింద జిల్లా వ్యాప్తంగా 1112 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. వేసవి సెలవులు పూర్తి అయ్యేలోగా ఈ పనులు పూర్తి చేసి రానున్న విద్యాసంవత్సరాలనికి పాఠశాలలను అందంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఈ సెకండ్ ఫేజ్‌లో పనులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 864 ప్రాథమిక, 136 ప్రాథమికోన్నత, 247 ఉన్నత పాఠశాలలు, 108 అంగన్‌వాడీ కేంద్రాలు, 22 జూనియర్ కళాశాలలు, ఒక డైట్ కళాశాల, ఒక బిఈడి కళాశాలను ఎంపిక చేసింది. వీటన్నింటిలో మౌళిక వసతుల కల్పనకు రూ.478.12 కోట్ల నిధులు వ్యయం చేయాల్సి వస్తుందని అంచనా వేయగా, ఇప్పటి వరకు రూ.161.70 కోట్ల నిధులు ఖర్చు చేశాం. ఈ నిధులతో పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, ప్రహరీలు, బల్లలు, కుర్చీలు, డెస్కులు, రన్నింగ్ వాటర్, గ్రీన్ చాక్‌బోర్డులు, లైట్లు, ఫ్యాన్లు, బాలబాలికలకు వేరు వేరుగా మరుగు దొడ్ల నిర్మాణం పూర్తయ్యాయి.

ప్రశ్న. జిల్లాలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు పరిధిలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు ఉన్నాయి.. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు ఎంపిక చేసిన విద్యార్థులందరూ పాఠశాలలకు వస్తున్నారా..?

జవాబు. జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు పది అందుబాటులో ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఒక్కొక్క పాఠశాలలో 6వ తరగతిలో 40మంది విద్యార్థుల ప్రవేశానికి ప్రభుత్వం అనుమతిచ్చింది. 7,8 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి విద్యార్థులు దరఖాస్తును ఆహ్వానించాం. దరఖాస్తు చేసుకున్న పేద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, బిపిఎల్ బాలికల్లో అర్హులైన వారితో సీట్ల భర్తీ దాదాపుగా పూర్తి చేశాం. ఎస్ఆర్ పురంలో 5వ తరగతికి, 8వ తరగతికి సంబంధించిన రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయి. తడలో 8వ తరగతి విద్యార్థులు సీట్ల భర్తీ అయినప్పటికీ ఎక్కువ రోజుల నుంచి పాఠశాలకు రాకుండా ఇద్దరు విద్యార్థులున్నారు. ఈ విద్యార్థులు ఎందుకు తరగతులకు హాజరు కాలేదో విచారణ చేస్తున్నాం.

ప్రజా సేవకుడు 'మన్నేటి' : సోమిరెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి

మెట్టప్రాంత ప్రజా సేవకుడు మన్నేటి వెంకటరెడ్డి అని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్ గండిపాలెం రోడ్డు మార్గంలో మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్టప్రాంత ప్రజల ఆకలి, దప్పిక తీర్చేందుకు అన్న క్యాంటీన్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. కూలి పనులు చేసుకునే వారు అధికంగా ఉన్నారని అలాంటి వారిని గుర్తించి వారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ప్రారంభించిన మన్నేటి మెట్టప్రాంత ప్రజా నాయకుడిగా జీవితాంతం ప్రజల గుండెలో నిలిచిపోతారంటూ కితాబునిచ్చారు. నాలుగేళ్ల పరిపాలనలో విసిగి వేసారి పోయిన వారిలో జగన్ ఎంఎల్ఎలు ఉన్నారని ఎద్దేవా చేశారు. నెల్లూరు నుండి వైసిపి ప్రభుత్వంకు తిరుగుబాటు ప్రారంభమైందని జగన్‌కు చుక్కలు చూపించడం తథ్యమన్నారు. 175 సీట్లు వైనాట్ అన్న జగన్ జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో వేర్ ఆర్ యు జగన్ అంటూ సెటైరు వేశారు. అంతం కాదు ఇది ఆరంభం అని కార్యకర్తలు నాయకులు 2024 జరిగే ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు గెలుపు తథ్యమని ప్రతి ఒక్కరూ గెలిపే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. 13వ తేదీ జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంకు రాబోతున్న యువగళం పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మా ఫౌండేషన్ మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చెంచల బాబుయాదవ్, మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు, ఎంఎల్ఎ మేకపాటి చంద్ర శేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ అయ్యన్న, బొజ్జ నరసింహులు, ఓబుల్ రెడ్డి, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

రక్తదానంపై అపోహాలొద్దు..

ప్రజాశక్తి-కావలి

యువతలో రక్తదానంపై ఉన్న అపోహలను పోగొట్టేందుకే 2కె వాక్ లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ (టీం సేవియర్స్) సంస్థ అధ్యక్షులు నల్లిపోగు ప్రణీత్ తెలిపారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలో 2కె వాక్ ఫర్ బ్లడ్ పేరుతో రక్తదాతల ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డిఒ కార్యాలయం నుండి శివాజీ విగ్రహం వరకు, తిరిగి ఆర్‌డిఒ కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో టీం సేవియర్స్, రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ తమ తల్లికి అవసరమైనా తాము ఇవ్వకుండా, తమ వద్దకు వచ్చి రక్తం కోసం ప్రాధేయపడిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. వారికీ రక్తదానంపై ఉన్న భయం, అపోహలే అందుకు కారణమన్నారు. రక్తానికి తీవ్రమైన కొరత ఉందని, రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, సాటి మనిషి ప్రాణాలు కాపాడడానికి యువత ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేఘన తనువులో ప్రవహించే నది - రక్తం అనే సంజీవని అంటూ పాడిన పాట అందరిని అలరించింది. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు రవిప్రకాష్, సుధీర్ నాయుడు, ప్రసన్నాంజనేయులు, హరినారపరెడ్డి, స్వర్ణలత, షమారహీం, నాళ్లటి రవికుమార్, హరనాథ్ టీం సేవియర్స్ సభ్యులు భార్గవ్, ప్రేక్ష, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విచ్చలవిడిగా బెట్టింగులు, గ్యాంగ్‌లు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

జిల్లాలో క్రికెట్ బెట్టింగ్, మాదకద్రవ్యాల గ్యాంగులు ఎక్కువయ్యాయని మాజీమంత్రి వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 13న ఆత్మకూరు నియోజవర్గంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ కార్డులో నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక నిమిషం విభజనలో తాను మోసగింపబడినానని ఈ నియోజకవర్గానికి దూరమయ్యానని విభజనలో రాజకీయ పార్టీలు సమాధులయ్యాయన్నారు. రాష్ట్రంలో జగన్ ఆస్తులు తప్ప ఏమి లేవని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకున జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని విడతల వారీగా జీతాలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవస్థలో జరుగుతున్న దోపిడీని ప్రశ్నించినందుకు తనను పార్టీ నుండి దూరం పెట్టారని తెలిపారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ మాదకద్రవ్యాలు గ్యాంగుల సంస్కృతి పెరిగిపోయిందన్నారు. పాఠశాలల వద్ద కూడా ద్రవ్యాలు అందిస్తున్నారని దుయ్యబట్టారు. ఆత్మకూరులో అభివృద్ధి జరిగిందంటే తమ కుటుంబం హయాంలోనే జరిగిందని, ఆత్మకూరు పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాల, గురుకుల పాఠశాల, గిరిజన సమీకృత హాస్టల్ నిర్మించామని, ఆర్‌డిఒ, తహశీల్దార్ కార్యాలయాలు, గెస్ట్‌హౌస్ లాంటివి ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు నారా లోకేష్ యువగళం పాదయాత్ర బద్వేల్ నుండి మర్రిపాడు మండలంలోకి ప్రవేశిస్తున్నారని ఈ పాదయాత్రలో నాయకులకు కార్యకర్తలకు ఎన్‌టిఆర్ అభిమానులకు బాలకృష్ణ అభిమానులకు పాల్గొని యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని సూచించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ యువ నేత నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర రాయలసీమలో దిగ్విజయంగా పూర్తిచేసుకుని 13న నెల్లూరు జిల్లా ఆత్మకూరులో అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజలందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం జగన్ పాలనలో అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారిందని, దాన్ని పూడ్చడానికి ఉన్న ఏకైక వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన అంతం కావాలంటే టిడిపి, జనసేన కలిసి పనిచేయాలని పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చారన్నారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ కోఆర్డినేటర్ బీసీ జనార్దన్ రెడ్డి, మండల సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బుల్లెట్ రమణ, పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఆనం రంగమయూర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు కేత విజయభాస్కర్ రెడ్డి, సుంకర పెంచలయ్యచౌదరి, పిడికిట వెంకటేశ్వర్లు నాయుడు, అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు కేవలం రెండుసార్లు మాత్రమే ఆత్మకూరులో టిడిపి గెలిచింది, నియోజకవర్గ నాయకత్వ లోపం, మార్పును గురించి పార్టీ శ్రేణులు పలుమార్లు రాష్ట్ర, జిల్లా నాయకుల దృష్టికి తెచ్చి ఉన్నారని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇన్‌ఛార్జి నియామకం లేకున్నా పార్టీ ఇచ్చిన ప్రతీ పిలుపును గ్రామ, మండల, నియోజకవర్గ నాయకులు విజయవంతం చేశారన్నారు. గత సంఘటనలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయం కోసం ఇన్ని రోజులు ఆలస్యం చేశామన్నారు. నారా చంద్రబాబు నాయుడు పిలుపుతో రాష్ట్ర, జిల్లా రాజకీయాలపై పూర్తి అవగాహన ఉన్న ఆనం రామనారాయణ రెడ్డి టిడిపిలో చేరారని తెలిపారు. ఆనం రామనారాయణరెడ్డి నాయకత్వంలో ఆత్మకూరులో టిడిపి జెండా ఎగురవేయడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిస్తున్నామన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా జిల్లాలో పదికి పది సీట్లు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందని తెలిపారు. సీనియర్ నాయకుల సారథ్యంలో ప్రతిఒక్కరం కష్టపడి పని చేస్తే టిడిపి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. నెల్లూరు జిల్లాలో యువగళం పాదయాత్రకు స్వాగతం పలికే అవకాశం ఆత్మకూరు నియోజకవర్గానికి దక్కిందని, ఆనం రామ నారాయణ రెడ్డి నాయకత్వంలో యువనేత నారా లోకేష్ కు అపూర్వ స్వాగతం పలకాలని పిలుపు ఇస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి

అదనపు కొనుగోళ్లకు అనుమతివ్వాలని వినతి

ప్రజాశక్తి-మర్రిపాడు

నర్రవాడ వెంగమాంబ తిరునాళ్లకు వచ్చిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును డిసిపల్లి, కలిగిరి పొగాకు బోర్డు పరిధిలో రైతులు అదనపు పొగాకు కొనుగోళ్లకు అనుమతులు ఇప్పించాలని రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు గాలి నరసపునాయుడు, ఆర్ శ్రీకాంత్ ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే అదనపు పొగాకు పంట ఉత్పత్తిని 0శాతం అపరాధ రుసుముతో అమ్ముకోవడానికి కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ద్వారా అనుమతులు మంజూరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు సభ్యులు వర ప్రసాద్, బొడ్డపాటి బ్రహ్మయ్య, మాజీ పొగాకు బోర్డు వైస్‌చైర్మన్ రమణయ్య నాయుడు, గుండాల కొండారెడ్డి, ఒంగోలు, టంగుటూరు కొండేపి ఎల్లంపల్లి, కందుకూరు 1, 2, వేలం కేంద్రం రైతులు పాల్గొన్నారు.